VISWABHARATI – GUDIVADA

CLASS: X PRACTICE PAPER TIME: 3.15 Min

SUB: TELUGU MARKS: 70

**I. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణం) (12 మార్కులు)**

**1. ఈ క్రింది పరిచిత ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి. 8×1 = 8**

అ) మిత్రుల **మర్మము** తెలుపరాదు - గీతగీసిన పదానికి అర్థం రాయండి.

ఆ) కాంతిని కలుగజేయువాడు - అనే వ్యుత్పత్త్యర్థం గల పదం రాయండి.

ఇ) తూర్పు దిశలో **సూర్యుడు** ఉదయించాడు. గీతగీసిన పదానికి రెండు పర్యాయపదాలు రాయండి.

ఈ) **కుండలిని** చూసి భయపడ్డాను. గీతగీసిన పదానికి రెండు నానార్థాలు రాయండి.

ఉ) మానవుడు **పుణ్యం** పొందవలెను. గీతగీసిన పదానికి వికృతి పదం రాయండి.

ఊ) పల్లెటూరి వాతావరణం మనోహరంగా ఉంటుంది. పల్లెవాసులకు జీవనోపాధి అవసరం. దానికోసం పట్టణాలకు వలస వెళుతున్నారు. ఈ వాక్యాలలో గుణసంధి పదాన్ని గుర్తించి రాయండి.

ఋ) తల్లి మన **బాగోగులు** చూసుకుంటుంది. గీతగీసిన పదం ఏ సమాసమో గుర్తించి రాయండి.

ౠ) బాగా వ్రాస్తే జీవితం బాగుంటుంది - ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం?

**2. ఈ క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి, ఆ జవాబును సూచించే పదాన్ని రాయండి. 2×1 = 2**

అ) మానవా ! నీ ప్రయత్నం మానవా ? ఇందులో అలంకారాన్ని గుర్తించి రాయండి. ( )

ఎ) అంత్యానుప్రాసాలంకారం బి) వృత్త్యానుప్రాసాలంకారం

సి) యమకాలంకారం డి) లాటానుప్రాసాలంకారం

ఆ) భాస్కరా ! ఇది ఏ గణము? ( )

ఎ) 'ర' గణము బి) 'భ' గణము సి) 'మ' గణము డి) 'త' గణము

**3. ఈ క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయండి. 2×1 = 2**

అ) పునీతం

ఆ) కష్టఫలం

**II.అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు)**

**4. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 1×5= 5**

శివరాజంతట మేల్మునుంగుఁదెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁబోలు నా యవన కాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱగఁజూచి పల్కె వనితారత్నంబు లీభవ్య హై
దవ భూజంగమ పుణ్యదేవతలు : మాతా తప్పు సైరింపుమీ !

(లేదా)

పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండి పుడిచ్చినంతలో
దిట్టక దీనదేహులను తేటగ లాలనఁజేసి యన్నమున్
బెట్టు వివేకి మానసముఁబెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁదరిగొండ నృసింహ ! దయాపయనిధీ !

**5. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1 = 5**

పూజకన్ననెంచ బుద్ధి ప్రధానంబు
మాటకన్ననెంచ మనసు దృఢము
కులము కన్ననెంచ గుణము ప్రధానంబు
విశ్వదాభిరామ ! వినురవేమ !

**ప్రశ్నలు :**

అ) పూజ కంటే ఏది ముఖ్యము?

ఆ) మాట కంటే ఏది దృఢంగా ఉండాలి?

ఇ) గుణము దేనికంటె ప్రధానము?

ఈ) పై పద్యం ఏ శతకంలోనిది?

ఉ) పై పద్యం రాసిన కవి ఎవరు?

**6. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1 = 5**

ప్రాచీనకాలంలో భారత సమాజంలో అనేక చేతివృత్తులు వృద్ధిచెందాయి. అందులో నేత పరిశ్రమ ఒకటి. "శిల్పరత్న" గ్రంథంలో వివిధ రంగులను తయారుచేసే పద్ధతులను వివరించారు. "మానసోల్లాస" గ్రంథాన్ని బట్టి పూర్వీకులకు రంగుల అద్దకం కళ గురించి కూడా తెలుసునని చెప్పాలి. మౌర్యుల కాలంలో వస్త్రాలపై రంగుల బొమ్మలు ముద్రించడం ప్రారంభమైంది. బహుశా మహాభారతంలోనే ఈ శాస్త్రం గురించి వీరికి తెలుసు. వీరికి లోహకార శాస్త్రం తెలుసు. కంచుతో, రాగితో వివిధ రకాల విగ్రహాలు, ప్రతిమలు తయారుచేసేవారు.

<u>ప్రశ్నలు :</u>

అ) రంగులు తయారుచేసే పద్ధతులను ఏ గ్రంథంలో వివరించారు?

ఆ) వస్త్రాలపై రంగుల బొమ్మలను ముద్రించడం ఎవరి కాలంలో ప్రారంభమైంది?

ఇ) కంచు, రాగి ప్రతిమల తయారీ గురించి ఏ శాస్త్రంలో చెప్పబడింది?

ఈ) పై పేరా చదివి ఏదైనా ఒక ప్రశ్న తయారుచేయండి.

**7. ఈ క్రింది రామాయణంలోని వాక్యాలను చదవండి. ఏ కాండకు చెందినవో గుర్తించి, ఆ కాండల పేర్లను రాయండి.**

అ) రాముడు వానర సైన్యసమేతంగా వారధిని దాటి లంకలో ప్రవేశించాడు. **5×1 = 5**

ఆ) రామలక్ష్మణులు సీతతో కూడి నారవస్త్రాలు ధరించి వనవాసానికి ప్రయాణమయ్యారు.

ఇ) హనుమంతుడు అశోకవనంలో సీతను చూసి రామకథను వినిపించాడు.

ఈ) దశరథుడు ఋష్యశృంగ మహర్షి ఆధ్వర్యంలో పుత్రకామేష్ఠిని నిర్వహించాడు.

ఉ) హనుమంతుడు రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకుని సుగ్రీవుని వద్దకు వెళ్ళాడు.

**III. వ్యక్తీకరణ - సృజనాత్మకత (38 మార్కులు)**

**అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలు మించకుండా సమాధానాలు రాయండి.** **9×2 = 18**

8. 'భిక్ష' పాఠ్యభాగకవి గురించి రాయండి.
9. 'వెన్నెల' అనే పాఠం ఏ భాషాప్రక్రియకు చెందినది? దాని గురించి రాయండి.
10. పల్లెటూళ్ళ స్థితిగతులను యధాతథంగా చిత్రించిన రచయిత 'బోయిభీమన్న' గురించి వ్రాయండి.
11. 'మా ప్రయత్నం' పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి.
12. చిత్రగ్రీవం పావురం గురించి ఆశ్చర్యం కలిగించిన ఏవైనా నాలుగు విషయాలు రాయండి.
13. దీపాలదిన్నె గురించి మీ సొంతమాటల్లో రాయండి.
14. సీతాన్వేషణలో సహకరించిన హనుమంతుని పాత్రస్వభావాన్ని రాయండి.
15. భర్త లేకుండా స్వర్గసుఖాలు లభించినా ఇష్టపడని సాధ్వీమతల్లి అయిన సీతాదేవి పాత్ర స్వభావాన్ని రాయండి.
16. 'వ్యక్తులు జీవించి ఉన్నంతవరకే వైరముండాలి. తరువాత దానిని వదిలివేయాలి' అని విభీషణుడితో శ్రీరాముడు పలికిన మాటలను బట్టి మీరేం గ్రహించారు?

**ఆ) క్రింది ప్రశ్నలకు పదివాక్యాలు మించకుండా సమాధానాలు రాయండి.** **4×5 = 20**

17. ఎ) తుమ్మెదల బృందానికి పండుగచేస్తూ, మనోహరంగా, అందంగా విస్తరించిన వెన్నెల ఎలా విజృంభించిందో మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

బి) మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు కదా! కవి విద్వాన్ విశ్వం రాసిన మాణిక్యవీణ కవితా సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

18. ఎ) కళల కాణాచి పంచారామ పుణ్యక్షేత్రాలలో ఒకటైన అమరావతి గొప్పతనాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

బి) ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మన నేస్తాలని తెల్పిన పులికంటి కృష్ణారెడ్డిగారి 'గోరంతదీపాలు' కథానిక నుండి మీరు గ్రహించిన విషయాలను రాయండి.

19. ఎ) శ్రీరామ సుగ్రీవుల మైత్రి గురించి రాయండి.

(లేదా)

బి) రామాయణ ప్రాశస్త్యమును గురించి రాయండి.

20. ఎ) ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి మీ పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నించదలచుకున్నారో ప్రశ్నావళి తయారుచేయండి.

(లేదా)

బి) మీరు చూసిన పల్లెటూరులోని మనుష్యుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మిత్రుడికి లేఖ రాయండి.